మనం
వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం
గురువారం, నవంబర్ 2, 2023
పేజీలు :

# కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బతుకులు ఆగం

**-ఒక్క ఛాయిస్ ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా**
**-బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి**



**లింగాల ఘనపురం, నవంబర్ 1, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మన బ్రతుకులు ఆగం కావటం ఖాయం అని స్టేషన్ ఘనపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని నెల్లూట్ల, పటేల్ గూడెం, నావబుపేట, వడ్డీచర్ల, నేలపోగుల, వనపర్తి, కొత్తపల్లి గ్రామాలల్లో ఆయన బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలించిన రాష్ట్రంలో రైతుల వ్యవసాయంకు మూడు గంటలే కరెంటు ఉంటుందని, మన తెలంగాణ రాష్ట్రంలో

-మిగతా 8లో



## కలసి సాగుదాం...
# అక్రమాల బీఆర్ఎస్‌ను తరిమికొడదాం

**- అప్పుల కుప్పగా రాష్ట్రం- దిక్కుతోచని స్థితిలో జనంలి**
**- పరకాలలో కాంగ్రెస్ కేడర్ బలంగా ఉంది- ఇనుగాల వెంకటరామిరెడ్డి కృషి కనిపిస్తోంది**
**- కొండా దంపతుల సహకారం మరువలేనిది భారీ మెజారిటీతో గెలవడం ఖాయం**
**- ముఖ్య నాయకుల సమావేశంలో రేవూరి ప్రకాశ్ రెడ్డి వ్యాఖ్యలు**

**పరకాల, నవంబర్ 1, మనం న్యూస్ :** పరకాలలో తన గెలుపుపై ఎలాంటి సందేహాలు లేవని కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పరకాల పట్టణం స్వర్ణ గార్డెన్ లో ఏర్పాటుచేసిన ముఖ్య నాయకుల సమావేశంలో రేవూరి పాల్గొన్నారు. అంతకుముందు పట్టణంలోని కుంకుమేశ్వర స్వామిని దర్శించుకుని ఆ తరువాత కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ పరకాలలో కాంగ్రెస్ కేడర్ బలహీనంగా ఉందని తాను అనుకున్న అంచనాలన్నీ తారుమారయ్యాయని, ఇనుగాల వెంకటరామిరెడ్డి కృషితో కాంగ్రెస్ కేడర్ బలంగా తయారైందని అన్నారు. ఇన్ని సంవత్సరాల తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో పరకాలలో ఎదురైన అపూర్వ స్వాగతం ఏనాడూ ఊహించలేదన్నారు. కొండా దంపతుల సహకారం మరువలేనిదని అన్నారు. పార్లమెంటు పరిశీలకులుగా తన విధిని సమర్థవంతంగా నిర్వహిస్తున్న రవీందర్రావు ఉత్తమ్ దల్వి గారికి, మహారాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నేత ప్రకాశ్ రాథోడ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల

-మిగతా 2లో

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**- కడియం స్థానికేతరుడు.**
**- అధికారం కోసమే ఆ పార్టీలో చేరాడు..**
**- తెరాస జెండా పట్టిన కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేశాడు..**
**కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపూరం ఇందిర**





**ధర్మసాగర్, నవంబర్ 1, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. మంగళవారం ధర్మసాగర్ మండల లోని తాటికాయల, రాయగూడెం, కాషగూడెం, క్యాతంపల్లి, జానకిపురం గ్రామంల్లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గుర్రపు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి సింగపూరం ఇందిరా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు అనేక ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు.ప్రజల ఆకాంక్షల మేరకు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. స్థానికేతరుడైన కడియం శ్రీహరి గతంలో తెరాస జెండా పట్టిన కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురి చేశాడని, ఆ పార్టీ కార్యకర్తలు ఇప్పటికి మర్చిపోలేదని ఆమె అన్నారు. అధికార దాహంతోనే స్థానికేతరుడైన కడియం శ్రీహరి మళ్లీ ఆ

-మిగతా 2లో

# ప్రమాదపుటంచున మరో బ్యారేజ్

**- అన్నారం సరస్వతి బ్యారేజ్ కి బుంగ..**
**- ఉబికివస్తున్న నీరు..**
**- నాటు పడవలో వెళ్లి పూడ్చే ప్రయత్నం..**
**- లక్ష్మీ బ్యారేజ్ ఘటన మరువకముందు మరో బ్యారేజ్ కి బుంగ**



**జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 1, మనం ప్రతినిధి :** కాళేశ్వరం బ్యారేజ్ లలో డ్యామేజ్ ల వరద పారుతుంది. నాణ్యతా లోపమా, అధికారుల పర్యవేక్షణ లోపమా తెలియదు కానీ సాగునీటి కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ప్రాజెక్టులు ఐదేళ్ల లోపే ప్రమాదపుటంచుకు చేరుతున్నాయి. సుమారు పదిరోజుల క్రితం మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ లో పిల్లర్లలో పగుళ్లు ఏర్పడి కుంగిపోయింది. ఈ ఘటన మరువకముందే అన్నారం సరస్వతి బ్యారేజ్ లో బుంగపడడం విమర్శకులకు తావిచ్చినట్టయింది. తెలంగాణ సర్కారు నిర్మించిన ప్రాజెక్టులు ఎన్నికల వేళ డ్యామేజ్ అవుతుండడం బీఆర్ఎస్ కు కష్టకాలంగా మారింది. తెలంగాణలో సాగునీటి వసతి కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన

-మిగతా 2లో

## అక్కున చేర్చుకోండి..
# మీ రుణం తీర్చుకుంటా

**- మీ ప్రాంతం బిడ్డను..ఆదరించి గెలిపించండి**
**- ప్రతి గుమ్మం తడుతూ ప్రచారం.**
**- బజ్జీలు వేస్తూ కార్యకర్తలను ఉత్తేజ పరిచిన పల్లా**
**- రాజేశ్వర్ రెడ్డిని ఆశీర్వదించిన మహిళలు**
**- బీఆర్ఎస్ కార్యకర్తల్లో జోష్**



**జనగామ, సెప్టెంబర్ 1, మనం ప్రతినిధి :** తనను ఆశీర్వదించి అక్కున చేర్చుకుంటే అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకుంటానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి కాలనీ వాసులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం జిల్లాకేంద్రంలోని 2,3,4,13,16,19 వార్డుల్లో ఆయన ఇంటింటి ప్రచార కార్యక్రమం

-మిగతా 2లో

# కలసి సాగుదాం...

**మొదటి పేజీ తరువాయి....** పరిశీలకులు శ్రవణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి ఎజెండాగా పనిచేస్తూ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటూ పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తానని మాటిచ్చారు. ముఖ్య నాయకులతో సమావేశం కావడానికి ముందు పరకాల పట్టణంలోని కుంకుమేశ్వర స్వామిని దర్శించుకున్నారని, స్వామి ఆశీస్సులతో విజయం సాధిస్తానని దీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ధర్మారెడ్డి వైఖరితో విసిగిపోయిన బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ గూటికి చేరుతున్నారని అన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ ను నమ్మే పరిస్థితి లేదన్నారు. మాయమాటలతో మభ్యపెట్టి ప్రజలను మోసం చేయడంలో కేసీఆర్ కుటుంబం దిట్ట అన్నారు. అబద్దాలు చెప్పి మోసం చేయడంలో ఆ కుటుంబీకులకు ఎవరూ సాటి రారు అని వ్యాఖ్యానించారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి వంటి హామీలన్నీ గాలికి కొట్టుకుపోయాయని మండిపడ్డారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏఐసీసీ పార్లమెంటు పరిశీలకులు రవీందర్రావు ఉత్తమ్ దల్వి మాట్లాడుతూ పరకాలలో రేవూరి గెలుపు ఖాయం అయిందని, మెజారిటీ కోసం కార్యకర్తలు, నాయకులు పనిచేయాలన్నారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే అని చెప్పారు. అక్రమాల బీఆర్ఎస్ ను ఇంటికి సాగనంపడమే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**మొదటి పేజీ తరువాయి....** పార్టీలోనే చేరాడని ఆమె ఎద్దేవా చేశారు. పది సంవత్సరాలుగా పదవులను అనుభవిస్తున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య గ్రామాల్లో అభివృద్ధి చేసింది శూన్యమని ఆమె అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆమె అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కట్టించిన ఇందిరమ్మ ఇండ్లు కనబడుతున్నాయే తప్ప, ఒక్క గ్రామంలో కూడా ఒక్కడబుల్ బెడ్ ఇల్లుకట్టేయలేదని ఆమె అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి లేదుగానీ , గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు మాత్రం విచ్చలవిడిగా ఉన్నాయని ఆమె అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే ప్రజా సంక్షేమం కోసం, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలైన మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత పథకాలను గ్రామ గ్రామాన ప్రతి ఇంటికి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్తిరెడ్డి అమరేందర్ రెడ్డి, రావుల భూపాల్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బొడ్డు లేనిన్, మండల ఎస్సీ సెల్ నాయకులు బిక్షపతి, మండల మహిళా అధ్యక్షురాలు మొట్టె యామిని , మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ పాషా, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మి, అంకం రాజకుమారి, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు సారయ్య, పరుశరాం, జమాల్, జాలిగపు దుర్గయ్య, ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, యువజన కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రమాదపుటంచున మరో బ్యారేజ్

**మొదటి పేజీ తరువాయి....** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో లక్ష్మీ బ్యారేజ్, సరస్వతి బ్యారేజీలు సాంకేతిక లోపాలతో నేడు అభాసు పాలవుతున్నాయి.వందలాది కోట్లు కుమ్మరించి నిర్మించిన ప్రాజెక్టులకు వరుసగా జరుగుతున్న ఘటనలు తలెత్తుకోకుండా చేస్తున్నాయి. ఈ బ్యారేజీల ఘటనలు ప్రతిపక్షాలకు విమర్శనాస్త్రాలుగా మిగలడం శోచనీయం.

– సరస్వతి బ్యారేజ్ కి భారీగా పడిన బుంగ..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలం అన్నారం వద్ద గోదావరి నదిపై నిర్మించిన సరస్వతీ బ్యారేజీలో 38 నుంచి 40 వ పిల్లర్ల మధ్య ప్రాజెక్టుకు బుంగ పడింది. వరద నీరు విడుదల జరిగే ప్రదేశంలో అడుగు నుండి నీరు పైకి ఉబికి వస్తుంది. ఈ విషయం తెలిసిన వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. బయటికి తెలియకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూనే, మరోవైపు నాటు పడవలో ఇసుక బస్తాలు, బండరాళ్లు వేసి సిబ్బందితో బుంగ ప్రదేశానికి వెళ్లి, పూడ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇక్కడ ఏర్పడిన ఈ బుంగతో ప్రమాదం ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. ఇంజనీరింగ్ అధికారులు మాత్రం ఈ బుంగతో ప్రమాదమేమీ లేదని, నూతన సాంకేతికతతో ఇసుక పైన నిర్మించిన కట్టడం మూలంగా ఇలాంటి పరిస్థితులు వస్తాయని మెయింటెనెన్స్‌లో భాగంగా ఇసుక బస్తాలు వేసి చర్యలు చేపట్టినట్లు, 2019 లో కూడా ఇలాంటి రక్షణ చర్యలు చేపట్టినట్లు అధికారవర్గాలు తెలియజేస్తున్నాయి. ఈ పిల్లర్ల మధ్య ఏర్పడిన బుంగ ద్వారా వస్తున్న నీరు తేటగా ఉందని దీని ద్వారా ఇసుక బయటకు వచ్చినప్పుడు మాత్రమే ప్రమాదం ఉంటుందని, నీరు బయటకు ఫౌంటేన్ లా వచ్చినప్పుడు మాత్రమే ఇబ్బందులు ఉంటాయని అధికారులు వాపోతున్నారు. చిన్న చిన్న సమస్యలను రిపేర్ చేస్తుంటామని ఎలాంటి ఇబ్బందులు లేవని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు.

### వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని

# ప్రశాంత వాతావరణంలో అభివృద్ధి చేసే బాధ్యత బిజెపిది





**- ఇక్కడి పాలకులు ప్రజలను ఒక ఓటు బ్యాంక్ గా మాత్రమే చూశారు.**

**- నగరాన్ని అభివృద్ది చేసింది శూన్యం.**

**- ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి.**

**బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మ**

**హనుమకొండ, నవంబర్ 1, మనం న్యూస్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న నాకు ఒకసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి నగరాన్ని ప్రశాంతమైన వాతావరణంలో అభివృధి చేస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మ హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం 50 వ డివిజన్ పరిధిలోని పోస్టల్ కాలనీ, జులైవాడ, సాయంత్రం 63 వ డివిజన్ పరిధిలోని విష్ణుపురి, విద్యానగర్, మహంకాళి ఆలయం వీధి, వడ్డెర బస్తి, ఏఆర్ఆర్ నగర్ ప్రాంతాలలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ యొక్క ప్రచార కార్యక్రమంలో బిజెపి నాయకులు కొలను సంతోష్ రెడ్డి, దేశినీ సదానందం గౌడ్, కందగట్ల సత్యనారయణ, నాను నాయక్, గైనేని రాజన్, రావుల కిషన్, బైరి శ్రావణ్, భరత్ గౌడ్, రవీందర్ రెడ్డి విజయలక్ష్మి, మంజుల రెడ్డి, మహేందర్ రెడ్డి, యుగెందర్, గొర్రె రాజు, నవీన్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్కున చేర్చుకోండి..

**మొదటి పేజీ తరువాయి....** చేపట్టారు. ఈ మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో భాగంగా పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీ వాసుల నుంచి అపూర్వమైన స్పందన లభించింది. జనమంతా మంగళ హారతులతో నీరాజనాలు పలికారు. జై కేసీఆర్, జై పల్లా జయహో బీఆర్ఎస్ నినాదాలతో హోరెత్తించారు. ప్రతి ఇంటికెళ్లి తెలంగాణ ప్రభుత్వంలో కేసీఆర్ అందించిన పథకాలు, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను అందిస్తూ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటువేయాలని తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో భాగంగా పల్లా బజ్జీలు వేస్తూ వ్యాపారులు, కార్యకర్తలను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేర్చిన సీఎం కేసీఆర్ ను దీవించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తనను భారీ మెజార్టీతో ఆశీర్వదిస్తే అభివృద్ధి జోరందుకుంటుందని చెప్పారు. బీఆర్ఎస్ అంటే తెలంగాణకు భరోసా అని పేర్కొన్నారు..

– ప్రచార రథాలను ప్రారంభించిన ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా

జనగామ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారానికి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రచార రథాలను సిద్ధం చేయించారు. జనగామ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో బుధవారం పూజలు నిర్వహించి ప్రచార రథాలను నియోజకవర్గ నేతలతో కలిసి ప్రారంభించారు. ప్రజల్లోకి వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించి గెలుపే లక్ష్యంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ రాష్ట్రంలో మరోమారు బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జనగామ నియోజకవర్గంలో తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు.

### ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించండి

# అవినీతిని కడిగేస్తా



జనగామ, నవంబర్ 1, మనం ప్రతినిధి : అవినీతి లేదు అడ్డు లేదు ఆశీర్వదించి అభివృద్ధి చేసుకొని తెలంగాణ ప్రదాత సోనియాగాంధీ రుణం తీర్చుకుందామని జనగామ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. జనగామ మండలం పెంబర్తి గ్రామంలో దుర్గమ్మ తల్లికి పూజలు నిర్వహించిన అనంతరం పెంబర్తి ఎల్లంల, సిద్దెంకి, గ్రామాలలో గడప గడపకు తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రచారం చేశారు. పెంబర్తి గ్రామంలో వివిధ పార్టీల నుంచి 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా మరణం తీర్చుకునేందుకు ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపితే జనగామ కు పట్టిన బీఆర్ఎస్ మురికిని కడిగేసుకుని వస్తానని అన్నారు. 10 సంవత్సరాల రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాలుగా దోచుకుని ఇష్టారాజ్యంగా ఆస్తులు సంపాదించుకున్నారని పేద ప్రజల బతుకుల్లో నిప్పులు పోసి ఆర్థికంగా నష్టం చేసిన నాయకులను ప్రజలే బుద్ది చెబుతారన్నారు.

### పరకాల బీఆర్ఎస్‌లో

# రగులుతున్న అసంతృప్తి సెగలు

**పరకాల, నవంబర్ 1, మనం న్యూస్ :** పరకాల రేవూరి ప్రకాశ్ రెడ్డి రాకతో పరకాల రాజకీయం ఆసక్తికరంగా మారింది. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నియంతృత్వ పోకడలతో విసిగిపోయిన జనం కారు దిగిపోతున్నారు. ఇన్నేళ్లు ప్రత్యామ్నాయం కనిపించక దిక్కుతోచని పరిస్థితిలో కొనసాగిన బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకుల్లో రేవూరి రాకతో ఆశలు చిగురించాయి. మచ్చ లేని వ్యక్తిత్వం ఉన్న రేవూరితో కలిసి పని చేయాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగానే ఎంపీటీసీలు సర్పంచులు ముఖ్య నాయకులు రేవూరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. నీతి గల నేత రేవూరి ప్రకాశ్ రెడ్డి కి అండగా నిలబడేందుకు ముందుకు వస్తున్నారు. తాజాగా లక్ష్మీపురం ఎంపీటీసీ పల్లెబోయిన సునీత, మాజీ ఎంపిటిసి బండి నారాయణ, పల్లెబోయిన శ్రీను, సర్పంచ్ ఆముదాలపల్లి క్రాంతి గౌడ్, పోచారం మాజీ ఎంపీటీసీ కోరె శ్రీను, ఎస్సారెస్పీ చైర్మన్ పల్లె బోయిన రవి, వెంకటాపూర్ సర్పంచ్ సిలువేరు ఈశ్వరమ్మ- చిన్నయ్యలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ పార్లమెంటు పరిశీలకులు రవీందర్ రావు ఉత్తమ దల్వి కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

# కాంగ్రెస్ బిజెపి హత్యా రాజకీయాలను ఖండిస్తున్నాం

**-ఎన్నికల రిటర్నింగ్ అధికారికి వినతిపత్రం**
**-భారత రాష్ట్ర సమితి నాయకులు నరేందర్ రెడ్డి**




**స్టేషన్ గన్‌పూర్, నవంబర్ 1, మనం న్యూస్ :** పార్లమెంటు సభ్యులు భారత రాష్ట్ర సమితి శాసనసభ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిని కత్తితో పొడిచి హత్య రాజకీయాలు చేస్తున్న పార్టీలకు తగిన బుద్ధి ప్రజలు చెబుతారని భారత రాష్ట్ర సమితి నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ సిహెచ్ నరేందర్ రెడ్డి అన్నారు. స్టేషన్ గన్‌పూర్ మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్ పార్టీ సీనియర్ నాయకులు వెంకన్న భారత రాష్ట్ర సమితి నాయకులు చేపూరి వినోద్ మాట్లాడుతూ కాంగ్రెస్. బిజెపి పార్టీలకు ఓటమి భయం పట్టుకున్నదని భారత రాష్ట్ర సమితి నాయకులు ప్రజలలో తిరుగుతున్న సమయంలో ఎక్కడ ఓడిపోతామనే బయంతో కత్తుల తోటి హత్యా ప్రయత్నం చేసే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి పార్టీలను చిత్తు చిత్తుగా ఓడించాలని వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కొత్త ప్రభాకర్ రెడ్డికి ఆ నియోజకవర్గంలో ప్రజల ఆదరణ ఉన్నదని ఈ రోజు బిజెపి నాయకులు, కాంగ్రెస్ నాయకుల ఆదరణను చూసి ఓర్వలేకనే ఇలాంటి నీచమైన రాజకీయాలకు దిగుతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పరిపాలిస్తున్న రాష్ట్రంలో ఇలాంటి దుష్టశక్తులు ఉండడం దురదృష్టకరమన్నారు. నీతివంతమైన పాలన చేయాలని నిజమైన పాలనతో ఓట్లతో గెలవాలని ఇలాంటి వక్రబుద్ధితో గెలవాలనుకుంటే ప్రజలు ఊరుకోరని వారన్నారు. ఈ సమావేశంలో బూర్ల శంకర్, సారంగపాణి, దైద ఎలిసన్, మారపల్లి ప్రసాద్, తోట సత్యం, చందర్ రెడ్డి, పెసరు సారయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు రాజు, బాలరాజు, ప్రభాకర్ రమేష్, బూర్ల రాజు, ఎంపీటీసీ రాజు, గట్టయ్య, సోమయ్య, ఎంపీటీసీ రజాక్ యాదవ్, మాజీ సర్పంచ్ ప్రభాకర్, ఉప సర్పంచ్ నీలా ఐలయ్య, మీది కొండ రాజు, పొన్న శ్రీనివాస్, లకావత్ చిరంజీవి, కుంభం కుమార్, బోసు ఐలయ్య తో పాటు పలువురు శివునిపెల్లి, ఘన్‌పూరు చాగల్లు, తాటికొండ, నమిలిగొండ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. అనంతరం కొత్త ప్రభాకర్ రెడ్డి పై హత్యా ప్రయత్నం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామ్మూర్తికి ( ఆర్డీవో) వినతి పత్రం అందజేశారు.

## కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది అందుకోసం



**స్టేషన్ఘన్పూర్, నవంబరు 1, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీలో అంచలంచలుగా ఎదిగి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేశానని రెండుసార్లు టికెట్ల కోసం రాష్ట్ర అధినాయకత్వాన్ని కోరానని అయితె ఇక్కడ పంపిణీ విషయంలో కనీసం మమ్మల్ని సంప్రదించలేదని నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీని వదిలేసి భారత రాష్ట్ర సమితి, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, కడియం శ్రీహరి ఆధ్వర్యంలో పార్టీలో చేరానని భారత రాష్ట్ర సమితి నాయకులు చేపూరి వినోద్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో కాలం నుండి కాంగ్రెస్ పార్టీలో పని చేశానని గ్రామ గ్రామాన పార్టీ అభివృద్ధి కోసం కృషి, రైతుల సమస్యలు, కార్మికుల సమస్యల పట్ల నా వంతు కృషి చేశానని నిన్నటి వరకు కూడా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని అయితే చివరి నిమిషంలో టికెట్ ఇవ్వకపోగా కనీసం మమ్మల్ని పట్టించుకునే వారు లేకపోవడం వలన ఈ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు కడియం శ్రీహరి నియోజకవర్గం లో అనేక అభివృద్ధి పనులు చేశాడనె నమ్మకంతో పార్టీలో చేరామని వారన్నారు. శాసనసభ ఎన్నికలలో కడియం శ్రీహరి గెలుపు కోసం గ్రామ గ్రామాన ప్రచారం చేస్తానని వారన్నారు.

## ఆరూరి రమేష్‌ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలి



**వర్ధన్నపేట, నవంబర్ 1, మనం న్యూస్ :** వర్ధన్నపేట పట్టణం లోని 9 డివిజన్ లో వార్డు కౌన్సిలర్ మంచాల రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలను గుర్తు చేస్తూ, నూతన మేనిఫెస్టో ద్వారా భవిష్యత్తులో అందబోయే సంక్షేమ పథకాలను వివరిస్తూ వారి అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి రమేశ్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించగలరని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్, బూత్ ఇంచార్జ్ పూజారి రఘు, పట్టణ రైతు కన్వీనర్ కందుగుల నర్సయ్య, డివిజన్ అధ్యక్షులు సింగరబోయిన రాజశేఖర్, బూత్ కన్వీనర్ గోధుమల మధుసూదన్, కో కన్వీనర్ జక్కుల సాయిలు, వార్డ్ సీనియర్ నాయకులు అనిమిరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, చందు, సాయిలు, గొల్లపెల్లి శ్రీనివాస్, దికొండ యుగేందర్, బక్కతట్ల వెంకన్న, పిండి అనిల్, తొర్రి రాకేష్, చందు, అనిల్, సుడిగాలి శివ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి చెందిన ముప్పై కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరిక



**నర్సంపేట రూరల్, నవంబర్ 1, మనం న్యూస్ :** మా జాతి ఆత్మగౌరవ ప్రతీకలైన తండాలను గ్రామ పంచాయితీలుగా తీర్చిదిద్దిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది అందుకు కృతజ్ఞతగా బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరుతున్నట్లు తెలిపారు. చేరినవారిలో భూక్య మోహన్, భూక్య ప్రతాప్, భూక్య మాన్య, గుగులోతు భాస్కం, గుగులోతు హచ్చి, గుగులోతు బాలి, లకావత్ సుమన్, లకావత్ నవీన్, భూక్య కమలమ్మ, గుగులోతు వెంకన్న, భానోత్ వీరన్న, బానోత్ వెంకటేష్, భూక్య బిక్య, భూక్య వాగ్య, భూక్య కిషన్, లకావత్ నరసింహ, లకావత్ రేణుక, భూక్య మంగమ్మ, లకావత్ రంగమ్మ, బానోతు వెంకన్న, బోడ బుజ్జి, భూక్య చిలకమ్మా, బానోతు కమలమ్మ, లకావత్ బిక్షపతి, లకావత్ శంకర్, లకావత్ శ్రీను, భూక్య శ్రీనివాస్, భూక్య శ్రీను, భూక్య బద్రి ఉన్నారు. వీరిని మండల, స్థానిక నాయకులు పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేసినారు.

# బిఆర్ఎస్‌లో చేరికలు



**వరంగల్ శివనగర్, నవం బర్ 1, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రెండవసారి గులాబీ జెండా ఎగిరి రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు ఎమ్మెల్యే నన్నపు నేని నరేందర్. ఈ సందర్భంగా బిఆర్ఎస్ యూత్ నాయకులు సింగరి రాజకుమార్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన యూత్ నాయకులు సుమారు 30 మంది ఏఎస్ఎం కళాశాల వద్దనున్న ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ ఎమ్మెల్యే నరేందర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారందరినీ కాపాడుకుంటానని అన్ని విధాలా అండగా ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన, మంత్రి కేటీఆర్ మార్గనిర్దేశంలో అభివృద్ధిలో తూర్పు నియోజకవర్గాన్ని ముందు ఉంచామని కారు గుర్తుపై ఓటు వేసి మరో మారు తనని గెలిపించి తూర్పు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాల్సిందిగా కోరారు. పార్టీలో చేరిన వారిలో అల్లం మస్తాన్, సిరిగిరి సాయి, సిరిగిరి సమ్మయ్య, పిస్తం రాజు, పిస్తం శివ, అల్లం తిరుపతి, బండి వెంకటేష్, అఖిల్, తిల్కలపల్లి సాంబశివ ఉన్నారు.

## కాకతీయ పూర్వ విద్యార్థులకు సన్మానం



**వర్ధన్నపేట, నవంబర్ 1, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన పోలీస్ ఉద్యోగులలో కాకతీయ పూర్వ విద్యార్థులు ప్రతిభ కనపరచి ఐదుగురు విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం జరిగింది. శ్రీ రామోజీ విజయ్ కుమార్, బొంతల నితిన్, మైదం రమ్య, జన్ను సంధ్యారాణి లను బుదవారం కాకతీయ స్కూల్ లో కరస్పాండెంట్ ఎంపీటీసీ సభ్యులు గొడిశాల శ్రీనివాస్ వారిని సన్మానించడం జరిగింది. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ తో చదివి జీవితం లో ఉన్నత స్థాయికి ఎదగాలని, వీరిని ఆదర్శం గా తీసుకోవాలని పిల్లలకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు సదాశివుడు, కోదాటి అరవింద్ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరికలు



**దుగ్గొండి, నవంబర్ 1, మనం న్యూస్ :** దుగ్గొండి మండలం చలపర్తి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 15 కుటుంబాలు బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరినారు. బాస శ్రీకాంత్, మొలుగోజు పద్మాచారి, చెల్పూరు నాగరాజు, ఉల్లేరావు పులి రాజు, నమిండ్ల డేవిడ్ పాల్, అబ్బోజు రాజమౌళి, ఉల్లేరావు సమ్మయ్య, జన్ను సాంబయ్య, ఎండి పాషా, వేల్పుల సమ్మయ్య, వీరిని పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపిన మండల పార్టీ అధ్యక్షులు రాజేశ్వరరావు, స్థానిక సర్పంచ్ ముదురుకోల శారద కృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ్ల శ్యాంసుందర్, సొసైటీ డైరెక్టర్ నరసింహస్వామి, నాయకులు మద్దెబోయిన వెంకటేశ్వర్లు, యాదగిరి, లక్ష్మణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా అధ్యక్షురాలు ధనసరి అనసూయ సీతక్క సమక్షంలో

**-కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇంచర్ల మాజీ ఎంపీటీసీ, బిఆర్ఎస్ జిల్లా నాయకులు...**



**ములుగు, నవంబర్ 1, మనం న్యూస్ :** బిఆర్ఎస్ కార్మిక విభాగం (బిఆర్టీయు) ములుగు జిల్లా అధ్యక్షుడు శానబోయిన అశోక్ ముదిరాజ్ ను సీతక్క కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, టీపీసీసీ సభ్యులు మల్లాడి రాంరెడ్డి, కాంగ్రెస్ ములుగు నియోజకవర్గం చేరికల కమిటీ చైర్మన్ గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, ములుగు జిల్లా అధికార ప్రతినిధి ముస్నిపెల్లి కుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, ములుగు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భగవాన్ రెడ్డి, ములుగు పిఏసిఎస్ చైర్మన్ బోక్క సత్తిరెడ్డి, ములుగు మండల కాంగ్రెస్ అధ్యక్షులు యండి. చాంద్ పాషా, ములుగు మండల ఎస్సి సెల్ అధ్యక్షులు మట్టెవాడ తిరుపతి, జిల్లా నాయకులు పల్లె జయపాల్ రెడ్డి, కొండం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అరూరికి బ్రహ్మ రథం పట్టిన ఏనుమాముల ప్రజలు

**-అరూరికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు చేసిన కాలనీలు**

**-బిఆర్ఎస్ పార్టీలో చేరిన మహిళలు, యువకులు**

**-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అరూరి**



**వరంగల్, నవంబర్ 1, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 14 వ డివిజన్ పరిధిలోని కారల్ మాక్స్ కాలనీ, ఐలమ్మ నగర్ కాలనీల ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ కి బ్రహ్మరథం పట్టారు. డప్పు చెప్పుల్లు, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. కారల్ మాక్స్ కాలనీ, ఐలమ్మ నగర్ ప్రజలు ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో ముకుమ్మడిగా బిఆర్ఎస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే అరూరి రమేష్ కి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్బంగా పార్టీలో వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులపై ప్రత్యేక నిఘా పెట్టాలి..

**- ఎన్నికలకు ఆటంకాలు లేకుండా చూడాలి..**

**- గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీ విజయ్ కుమార్...**

**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 01, మనం ప్రతినిధి :** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మావోయిస్టులపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని, ఎన్నికలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా, ప్రశాంతంగా నిర్వహించేలా కృషి చేయాలని గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీ విజయ్‌కుమార్ కోరారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కేటిపిపీ గెస్ట్ హౌజ్ లో జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల ఎస్పీలు కిరణ్ ఖరే, గౌస్ ఆలం తో పాటు ఇరు జిల్లాల మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి, ములుగు జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు.

# 6 గ్యారంటీ పథకాలే కాంగ్రెస్ పార్టీకి శ్రీరామరక్ష

**-కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు**

**-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు నీలం యువరాజ్**



**రఘునాథపల్లి, నవంబర్ 1, మనం న్యూస్ :** కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై యూత్ నాయకులు పార్టీలోకి భారీగా చేరారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు నీలం యువరాజ్ ఆధ్వర్యంలో నిడిగొండ గ్రామానికి చెందిన యువకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ లోకి చేరారు. సుమారు 50 మందికి యువరాజ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు నీలం యువరాజ్ మాట్లాడుతూ దళిత ముఖ్యమంత్రి అని చెప్పి యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కేసీఆర్ కుటుంబానికి ఈ ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. 1200 మంది విద్యార్థుల ఆత్మబలిదానం వల్ల వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం గద్దెనెక్కి రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని, ఇంటికొక ఉద్యోగం, కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్య, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని, అర్హులైన అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని నమ్మించి మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు చేరాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిరా గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పనిచేయాలని ఆయన సూచించారు. పార్టీని ఆశీర్వదించడానికి కాంగ్రెస్ పార్టీలోకి విచ్చేసిన వారికి అందరికీ నా తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిరు దినేష్, కర్రె వరుణ్, సింగారపు అభినవ్, చింతా మహేందర్, తిప్పారపు సాయికిరణ్, గొల్లూరి సంపత్, నాల్కపల్లి గణేష్, ఊరటి ఉదయ్, భామడ్లపల్లి మనోజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల నాయకులను నిలదీయండి



**వెంకటాపురం నూగురు, నవంబర్ 1, మనం న్యూస్ :** ప్రస్తుతం ఎన్నికల జాతర ప్రారంభం అయినందున అమాయక ఆదివాసీ బిడ్డల ఓట్ల కోసం రంగురంగుల జెండాలతో రాజకీయ నాయకులు ఆదివాసీ గూడేల బాట పడతారని, ఆదివాసీ హక్కులను కాలరాస్తూ ఓట్ల కోసం వచ్చే నాయకులను నీలాదీయాలని గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం వెంకటాపురం మండల కేంద్రంలోని కొమరం భీమ్ విగ్రహం దగ్గర జీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనం సాయి దొర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాల కాలంలో ఐదవ షెడ్యూల్ భూభాగంలో ఆదివాసీలకు తీవ్రమైన నష్టం జరిగిందని తెలిపారు. విద్య, ఉద్యోగ, వైద్య, ఉపాధి, వ్యవసాయ రంగాలలో తీవ్ర నష్టం వాటిల్లిందని, రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ సమస్యల పట్ల, వాటి పరిష్కారానికి ఎక్కడా ప్రయత్నించలేదని విమర్శించారు. ఈ విషయంలో రాష్ట్ర సర్కార్ ఘోరంగా విఫలం చెందిందని ఆరోపించారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో పనికిరాని హామీలతో గూడేలలోకి వస్తున్న ప్రధాన పార్టీల నాయకులను ఆదివాసి సమాజం నిలదీయాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాన రాజకీయ పార్టీల మేనిఫెస్టోలో ఆదివాసుల డిమాండ్లను ఎక్కడ చేర్చలేదని అలాంటప్పుడు ఆదివాసుల ఓట్ల కోసం ఏ ముఖం పెట్టుకొని వస్తున్నారని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో మాత్రమే ఆయా పార్టీల నాయకులు వస్తున్నారు తప్ప వేరే సమయంలో ఆదివాసుల సమస్యలపై, హక్కులపై వచ్చి అడిగిన దాఖలాలు ఎక్కడ కనిపించడంలేదన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో మారుమూల ఆదివాసి ప్రాంతాలకు మౌలిక సమస్యలు, నీటి సౌకర్యం, రోడ్లు, విద్యా, వైద్యం పూర్తి స్థాయిలో అందడంలేదని, రోగం వస్తే ఆదివాసీలు ఇంకా జడ్డీ లతో రోగులను మోసుకొచ్చే పరిస్థితి ఉండటం సిగ్గుచేటన్నారు. ఎన్నికలు వస్తూ పోతూ ఉంటాయి కానీ ఆదివాసీల సమస్యలు ఎప్పటికీ అలాగే ఉండిపోతున్నాయనీ ఆవేదన వ్యక్తంచేశారు. ఆదివాసీలకు ప్రధాన వనరు భూమి అని, ఆ భూమిని, అడవిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తూ వస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐదవ షెడ్యూల్ భూభాగంలో ఉన్న భారత రాజ్యాంగ చట్టాలను ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా ఆదివాసీలను ఓటు బ్యాంకు గానే వినియోగించుకుంటూ, గద్దనెక్కిన తర్వాత ఆదివాసీలకు వ్యతిరేకంగా చట్టాలను సవరణకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. పోడు భూములకు అరకొర పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని మండి పడ్డారు. ఈసమావేశంలో కనితి కృష్ణ, చింతామోహన్, జిల్లా అధ్యక్షులు రేగ గణేష్, మట్టి రమేష్, పూనెం మునేష్ తదితులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**- సర్పంచ్ ఆత్మకూరి రాజయ్య యాదవ్**



**కాటారం, నవంబర్ 1, మనం న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని జాదురావుపేట గ్రామ సర్పంచ్ ఆత్మకూరీ రాజయ్య యాదవ్ అన్నారు. బుధవారం గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీధర్ బాబు అధిక మెజార్టీతో గెలవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు వేమునూరీ ప్రభాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరీ రమేష్ హాజరయ్యారు. గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజయ్య యాదవ్ మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి అధికారం చేపట్టిన కేసీఆర్ కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. 9 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తుందన్నారు. కెసిఆర్ పాలనలో ప్రజలు విరక్తి చెందారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, అన్ని సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మజీద్, గ్రామ శాఖ అధ్యక్షులు సదానందం గౌడ్, ఫిరోజ్ గౌడ్, దుర్గం విజయ్, మహేష్, హనుమాల సంపత్, శశి కుమార్ యాదవ్, బొల్లంపల్లి శంకర్ గౌడ్, సంపత్, గోమాస మనోజ్, తిరుపతి, అరికిల్ల శ్రీనివాస్, తాటి రాజేష్ గౌడ్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజుల సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కారం చేస్తుంది







**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర**

**స్టేషన్ఘన్పూర్, నవంబరు 1, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని ముదిరాజుల సమస్యలు పట్టించుకుంటుందని అనేక గ్రామాలలో ముదిరాజుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని కానీ వారి ఓట్లను దండుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. స్టేషన్ఘన్పూర్ మండల కేంద్రంలోని పలు ముదిరాజు కుటుంబాలను ఆమె కలిశారు. కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలో అనేక ముదిరాజుల కుటుంబాలు ఉన్నాయని వారిని పట్టించుకున్న పాపాన పోలేదని ఘనపూర్ పెద్ద చెరువులు మరింత అభివృద్ధి చేసి మీ కుటుంబాలు బాగుపడే విధంగా నా వంతు సహాయం ఉంటుం దని ఆమె అన్నారు. ఎన్నికలు సమీపి స్తున్న వేళ మీరు తప్పకుండా నన్ను ఆదరించాలని ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించాలని ఆమె అందరినీ కోరారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి ముదిరాజులకు చేసిన అభివృద్ధి చాలా తక్కువ అని వారికి కేటాయించిన నిధులను వారికి కేటాయించకుండా చెరువులలో చాపలను సరియైనవి అందించకుండా కొంతమంది నాయకులు ఇబ్బందులకు గురి చేశారని ఆమె అన్నారు. ఎన్నికలప్పుడు మాత్రం కొంతమంది నాయకులు కాంగ్రెస్ పక్షాన ఉండి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తున్నారు. వారికి తప్పకుండా గుర్తింపు ఇస్తామని నియోజకవర్గంలో వారికి తగ్గట్టు పదవులు కూడా అందిస్తామని వారు అన్నారు. ఇందిర తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నడిరోడ్డు పైనే విద్యుత్ చౌర్యం...!!

**-పెట్రోల్ బంక్ నుండి అక్రమ విద్యుత్ కనెక్షన్..!!**

**-చోద్యం చూస్తున్న ట్రాన్స్ కో సిబ్బంది...!!**

**-నిబంధనలకు పాతరేసిన జిసిసి సిబ్బంది..!!**

**-రేసింగ్ కాంట్రాక్టర్ కనుసన్నల్లోనే కంప్యూటర్ కేంద్రం..!!**

**-ఇసుక చలానాల కోసం కాంట్రాక్టర్ నిర్వాకం..!!**







**వెంకటాపురం నూగురు, నవంబర్ 1, మనం న్యూస్ :** అక్రమార్కుల ఆగడాలకు అంతే లేకుండా పోతోంది. మండల పరిధిలోని వీరభద్రవరం ఇసుక సొసైటీలో రేసింగ్ కాంట్రాక్టర్ దక్కించుకున్న ఓ వ్యక్తి తన పలుకుబడితో విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నాడనీ స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తు, గ్రామ సమీపంలోని జిసిసి బంకులోని కొందరు సిబ్బంది అధికారులతో కుమ్మక్కై ఆర్ అండ్ బి ప్రధాన రహదారి పక్కనే యదేచ్ఛగా విద్యుత్ చోరికి పాల్పడుతున్నారని వీరభద్రవరం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వెంకటాపురం, చర్ల ఆర్ అండ్ బి రహదారి పక్కనే జి గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్ నుండి నిబంధనలకు విరుద్ధంగా బంకు సమీపంలోని ఓ ఇంటికి అక్రమంగా విద్యుత్ వైర్లు లాగి కరెంటును వినియోగించుకుంటున్నారు. ఇసుక సొసైటీకి సంబంధించిన వ్యక్తులే ఇసుకను తరలించేందుకు ఇసుక లారీలు యజమానులు తీసుకోవలసిన చలాన్లు, ఆన్లైన్లో ఇక్కడి నుండి బుక్ చేసే విధంగా పెట్రోల్ బంకు సమీపంలో తాత్కాలిక నిర్మాణాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారు. ప్రధాన రహదారి పక్కనే పెట్రోల్ బంక్ నుండి సుమారు 500 మీటర్ల దూరం సర్వీస్ వైర్ ను లాగి విద్యుత్ కనెక్షన్ తీసుకొని అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ట్రాన్స్కో సిబ్బంది కనీసం ఆ వైపు చూసిన దాఖలాలే లేవని స్థానికులు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఒక విద్యుత్ కనెక్షన్ నుండి ఇతరులకు విద్యుత్ సరఫరా ఇవ్వడం నేరమైనప్పటికీ అవన్నీ ఇక్కడ ఏమాత్రం పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన జిసిసి పెట్రోల్ బంక్ ఇక్కడ నిర్వహిస్తుండగా, దానిని అజమాయిషి చేస్తున్నావు అధికారి సదరు ఆ ప్రాంతంలోని రేసింగ్ కాంట్రాక్టరుకు ముందస్తు ఒప్పందం చేసుకొని సగం విద్యుత్ బిల్లు చెల్లించే విధంగా మాట్లాడుకున్నారని వీరభద్రవరం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నిబంధన ప్రకారం ఇటువంటి చర్యలకు పాల్పడకూడదని తెలిసినా, తమకేమీ కాదని, ఎవరు ఏం చేస్తారు లే అనే అహంకారంతో కొందరు అధికారులు వ్యవహరిస్తుండడంతో విద్యుత్ చౌర్యం వ్యవహారం వివాదాస్పదమవుతోంది. అక్రమంగా ప్రైవేట్ వ్యక్తులకు పెట్రోల్ బంక్ నుండి విద్యుత్ కనెక్షన్ ఇచ్చిన వ్యవహారంపై అధికారులు విచారణ జరపాలని, దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సౌరానికి పాల్పడిన సదరు దుకాణం యజమానిపై సైతం కేసు నమోదు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ హామీలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు

**-చల్లా ధర్మారెడ్డి..**

**-బిజెపి, కాంగ్రెస్ మండల నాయకులు బిఆర్ఎస్ లో చేరిక..**




**హనుమకొండ నక్కలగుట్ట, నవంబర్ 1, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ హామీలను, ఆ పార్టీని మరోసారి నమ్మి మోసపోయే పరిస్థితుల్లో ప్రజలు లేరని పరకాల బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఈ ఎన్నికల్లో పరకాలలో గులాబి జెండా ఎగురవేయడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం హనుమకొండలోని ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామం నుండి కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పుగల్లు రాజిరెడ్డి, బిజెపి మండల ఎస్సి సెల్ అధ్యక్షులు మందపెల్లి భాస్కర్ ఆయా పార్టీలకు రాజీనామా చేస్తూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. నాపై, పార్టీపై నమ్మకంతో పార్టీలో చేరివారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**నర్మెట్ట, నవంబర్ 1, మనం న్యూస్ :** మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార లిమిటెడ్ ఆధ్వర్యంలో కన్నీవ గూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎండి ముజీవీల్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, సీఈఓ వెంకటయ్య, ఏఈఓ జగదీష్, సిబ్బంది మల్లయ్య, శివకుమార్, కేశవరెడ్డి, గణేష్, సురేష్, గ్రామ రైతులు, అమాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## హసన్పర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన నాగరాజు



**హసన్పర్తి, నవంబర్ 1, మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన కెఆర్ నాగరాజు హసన్పర్తి మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కెఆర్ నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని కోరారు. అనంతరం ఎర్రగట్టు దేవస్థానం లో జరిగిన మండల కేంద్రానికి చెందిన దాడి రాజు పెళ్లి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు కెఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో 66 వ డివిజన్ అధ్యక్షులు కాపర్తి కిరణ్, మాజీ డివిజన్ అధ్యక్షులు వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులు ఆనంద్, దూడ ప్రకాష్, నందంశెట్టి సామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం ఓర్వలేకనే దాడులు

**-దాడులతో సంక్షేమాన్ని ఆపలేరు**

**-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏడవెల్లి కృష్ణారెడ్డి**



**చిల్పూర్, నవంబర్ 1, మనం న్యూస్ :** ప్రజా సంక్షేమాన్ని ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకుల పై దాడులు జరుగుతున్నాయని, దాడులతో సంక్షేమాన్ని ఆపలేరని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని చిన్న పెండ్యాల గ్రామంలో స్టేషన్ఘన్పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి ఆదేశాల మేరకు బుధవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాజరైన గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలతో దూసుకెళ్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని దాడులతో దెబ్బతీయాలని చూస్తున్న ప్రతిపక్షాలకు భయపడేది లేదని ఆయన అన్నారు. దాడులతో సంక్షేమంతో పాటు మూడవసారి అధికారంలోకి రానున్న బిఆర్ఎస్ పార్టీని ఆపలేరని ఆయన స్పష్టం చేశారు. దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై జరిగిన కుట్రపూరిత దాడిని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దాడులకు బిఆర్ఎస్ పార్టీ భయపడే ప్రసక్తి లేదని, ఎన్ని దాడులు ఎదురైనా ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు. ఇలాంటి చర్యలు జరిగితే ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెప్పడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. అనంతరం ఇలాంటి చర్యలు ఇకముందు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలని స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు భూక్య రమేష్ నాయక్, మాజీ ఎంపీపీ వంగాల జగన్మోహన్ రెడ్డి, చిల్పూర్ గుట్ట దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ జనగామ యాదగిరి, నియోజకవర్గం ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ ఇల్లందుల సుదర్శన్, చిల్పూర్ సర్పంచ్ ఉద్ధమరి రాజకుమార్, మండల నాయకులు బొమ్మిశెట్టి బాలరాజు, మాజీ సర్పంచ్ బొడ్డు సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ సంపత్, కర్ణకటి వెంకటేష్, గజ్జల దామోదర్, పేరాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించిన బిఆర్ఎస్



**పాలకుర్తి, నవంబర్ 01, మనం న్యూస్ :** వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపుకు గిరిజనులు ముందుండాలని జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస్ రావు కోరారు. బుధవారం మండలం లోని హత్య తండ గ్రామంలో ఎస్‌టిసెల్ మండల ప్రధాన కార్యదర్శి ఆజ్మీర వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన గ్రామ బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో శ్రీనివాస రావు పాల్గొని మాట్లాడుతూ గిరిజనులకు ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ప్రభుత్వం సాకారం చేసిందని, మా తండా మా రాజ్యం అనే నినాదాన్ని నిజం చేసింది. కేసీఆర్ ప్రభుత్వం అన్నారు. ఈ పంచాయతీలకు స్వతంత్రం కల్పించి, సొంత నిధులు, విధులతో అధికారం అప్పగించిందన్నారు. గిరిజన తండాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించి అభివృద్ధి పథంలో నిలిచేలా దయన్న అండగా నిలిచాడని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమం అభివృద్ధి కావాలంటె దయన్న గెలువాలని, ఆ గెలుపులో గిరిజనులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల కో-ఆర్డినేటర్ గర్వందుల మల్లేష్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పెండ్లి మనోహర్, సర్పంచ్ బానోత్ మహేందర్, ఉప సర్పంచ్ కూన్సోత్ ఉత్తమ్ నాయక్, స్థానిక నాయకులు కున్సోతు వెంకట్రాం, ఆజ్మీర యాకన్నా, బానోత్ లక్ష్మణ్, ఛత్రి, కున్సోతు చీనా, వార్డ్ సభ్యులు ఎస్కే రసూల్, ఎస్కే నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య రాజకీయాలతో బిఆర్ఎస్ గెలుపును ఆపలేరు

**-టిఆర్ఎస్ మండల అధ్యక్షులు వారా రమేష్ యాదవ్**



**రఘునాథపల్లి, నవంబర్ 01, మనం న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకుల పై కాంగ్రెస్ పార్టీ కింది స్థాయి కార్యకర్తలు చేస్తున్న హత్య రాజకీయాలతో టీఆర్ఎస్ గెలుపును ఆపలేరని, వారికి ప్రజలే తగిన గుణ పాఠం చెప్పుతారని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్, జడ్పిటీసి సభ్యులు బొల్లం ఆజయ్, సర్పంచ్ ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్ అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయగా, ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గెలవమనే భయభ్రాంతులకు గురై కాంగ్రెస్ నాయకులు హత్య రాజకీయాలను వ్యవహరిస్తున్నారని వీరి ఆరకాచకాలను ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు. టీఆర్ఎస్ అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై కాంగ్రెస్ హత్య యత్నం చేయడం పిరికి పందల చర్యగా అభివర్ణించారు. దాడులు చేయడం టీఆర్ఎస్ నాయకులకు కూడా తెలుసు ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం ఐతే సహించేదిలేదని హెచ్చరించారు. ఈ నెల 2 న నేడు (గురువారం) టీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఉంటుందని అన్నారు. రామన్న గూడెం కోడూరు, గబ్బెట, కన్నాయపల్లి, మల్లంపల్లి, శివాజీనగర్, కంచనపల్లి నిర్వహించే సమావేశాలకు మండలం లోని బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు పిలుపు నిచ్చారు. జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ మసిపట్ల విజయ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు ధోనికల రమాదేవి, నాయకులు కావటి రాజయ్య, జేరిపోతులు మహేందర్, శాగ నాగరాజు పాల్గొన్నారు.

## బీఎస్పీ భూపాలపల్లి ఎమ్మెల్యే బరిలో గజ్జి జితేందర్ యాదవ్



**మొగుళ్లపల్లి, నవంబర్ 1, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పెద్దకోమటిపల్లి గ్రామానికి చెందిన గజ్జి జితేందర్ యాదవ్ గత రెండు సంవత్సరాల క్రితం బహుజన సమాజ్ వాదీ పార్టీలో చేరి నిరుపేద ప్రజలకు సేవలు అందిస్తూ వృద్ధులకు, విద్యార్థినీ, విద్యార్థులకు విద్య యువతకు ఉపాధి అవకాశాలు అభాగ్యులకు భరోసాలు కల్పించడంలో ఆయన చేసిన కృషిని గుర్తించిన అధిష్టానం ఆయనను భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిపేందుకు తుముకుతంగా ఉన్నట్లు సమాచారం. ఇలా ఎన్నో కార్యక్రమాలు చేసిన జితేందర్ యాదవ్ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం జిల్లా అధ్యక్షునిగా, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. బహుజనులందరి అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడిన వ్యక్తికి బీఎస్పీ అధిష్టానం మొగ్గు చూపడం, ఒక బిసి వర్గానికి చెందిన యువ నాయకునికి టికెట్ కేటాయించడం బడుగు, బలహీన వర్గాలు అన్ని కుల సంఘాలు, బీసీ నాయకులు స్వాగతిస్తున్నారు.

## కాంగ్రెస్ ఓటమి భయంతో ప్రభాకర్ రెడ్డి పై దాడి

**-దాడిని ఖండిస్తూ తహసీల్దార్ కార్యాలయంలో వినతి**



**లింగాల ఘనపురం, నవంబర్ 1, మనం న్యూస్ :** కాంగ్రేస్ పార్టీ ఓటమి భయంతోనే బిఆర్ఎస్ మెదక్ ఎంపీ, దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పై దాడికి పాల్పడింది అని జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. దాడిని ఖండిస్తూ బిఆర్ఎస్ మండలపార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ కిషోర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, మండల అధ్యక్షులు బస్వాగాని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి దాడులు సరైనవి కాదని అన్నారు. మరొక్క వైపు బీజేపీ పార్టీ మతాల మధ్య చిచ్చు పెట్టి శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల గాలి మాటలు నమ్మి మోసపోవద్దు..గోస పడొద్దు

**- మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ మోటే ధర్మన్న**



**మొగుళ్లపల్లి, నవంబర్ 1, మనం న్యూస్ :** కాంగ్రెసోళ్ల గాలి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు..గోస పడొద్దని మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ మోటే ధర్మన్న ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అభినవ అంబెద్కర్ అని, ఆయన ఆశయాలకు అనుగుణంగా కేసీఆర్ పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. దళితుల జీవితాల్లో వెలుగు నింపాలనే సంకల్పంతో దేశంలో ఎక్కడా లేని విధంగా దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా ముందుకెళ్తున్న కేసీఆర్ కి మద్దతు తెలపాలని కోరారు.

## చల్లా ధర్మారెడ్డికి మద్దతు తెలిపిన ముదిరాజులు



**పరకాల, నవంబర్ 1, మనం న్యూస్ :** ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు పరకాల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కె ఉంటుందని పరకాల మండలం లక్ష్మీపురం గ్రామ ముదిరాజు కులస్థులు ముక్తకంఠంతో ప్రకటించారు. బుధవారం హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో చల్లా ధర్మారెడ్డి ని ముదిరాజ్ కులస్థులంతా కలిసి మద్దతు తెలిపారు. తమ స్వార్ధాల కోసం పార్టీ మారిన వారికి తగిన గుణపాఠం చెపుతామని వెల్లడించారు. తన గెలుపుకోసం ముదిరాజు కులస్థులంతా ఏకతాటిపైకి వచ్చి నాకు మద్దతు తెలిపినందుకు చల్ల ధర్మారెడ్డి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలు రాగానే ప్రతిపక్ష పార్టీలు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని, ప్రజా సంక్షేమమే ఎజెండాగా పరిపాలన సాగిస్తున్న కేసీఆర్ కి మనమంతా అండగా నిలిచి మద్దతు తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్థులు, నాయకులు గురిజాపల్లి ప్రకాష్ రావు, మాజీ ఎంపిటిసి పల్లెబోయిన రాజయ్య, మాజీ సర్పంచ్ ఆముదాలపల్లి అశోక్, పల్లెబోయిన రవీందర్, ఆముదాలపల్లి శ్రీనివాస్, గ్రామపార్టీ అధ్యక్షులు పల్లెబోయిన రాజు, మాజీ డైరెక్టర్ పల్లెబోయిన సురేష్, మాజీ డైరెక్టర్ దానం నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రాష్ట్ర అధ్యక్షుడిని మార్చిన బిజెపి

### బీసీని ముఖ్యమంత్రిని చేస్తామనడం హాస్యాస్పదం



**మొగుళ్ళపల్లి, నవంబర్ 1, మనం న్యూస్ :** బీసీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ని ఓర్వలేక రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తప్పించిన బిజెపి నాయకులు బుదవారం బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని అనడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము అన్నారు. ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో బీసీ నాయకుడు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పదవిలో ఉండి కూడా చట్ట సభల్లో మొన్న పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన మహిళా బిల్లు ఆమోద సమయంలో బీసీ బిల్లు ఎందుకు ప్రవేశపెట్టలేదో బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలని బీజేపీ, బిఆర్ఎస్, ఎంఐ ఎం పార్టీలు ఒక్క తాను ముక్కలేనని తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందని గ్రహించిన బిజిపి బుదవారం బీసీ ముఖ్యమంత్రి జపం ఎత్తుకుందని ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే దళితులనే తొలి ముఖ్యమంత్రి దళితుడే అన్నట్లుగానే అమిత్ షా బీసీలకు ముఖ్యమంత్రి పదవి అంటున్నారని బీసీలకు ముఖ్యమంత్రి పదవి వాగ్దానం అమలు జరిగే పని కాదన్నారు ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి మోసం చేసిన రెండు పార్టీలకు వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పి దేశాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు.

## బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్



**వరంగల్, నవంబర్ 1, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో 13 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జన్ను అనిల్ కుమార్ హనుమకొండ రాంనగర్ లోని కొండా దంపతుల క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

### -వెంకటేశ్వరపల్లిలో బిజెపి, కాంగ్రెస్ ఖాళీ



**పరకాల, నవంబర్ 1, మనం న్యూస్ :** హనుమకొండ జిల్లా పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపి పార్టీకు చెందిన 50 మంది, పరకాల మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, వార్డు మెంబర్ మునిగాల సంతోష్ రావు, నడికూడ మండలం వెంకటేశ్వరపల్లి గ్రామంలోని బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి బీఅర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇవాళ బీఅర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఅర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి బీఅర్ఎస్ పార్టీ కండువ కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, వారికి ఏ కష్టం వచ్చినా వెన్నుదన్నుగా ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటు న్నాన్నారు. బీఅర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలిచాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సస్యశ్యామలంగా మారిందన్నారు. ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధిని బీఅర్ఎస్ ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. సాధారణ ఎన్నికలలో బీఅర్ఎస్ పార్టీ ముచ్చటగా మూడోసారి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా బీఅర్ఎస్ పార్టీ గెలుపును అపలేరన్నారు. ఈ కార్యక్రమంలో బీఅర్ఎస్ పార్టీ, నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ప్రతిపాదనలు సకాలంలో సమర్పించాలి

**- అత్యవసరం ఉన్న వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం..**

**- ప్రత్యక్షంగా ఓటు వేయడానికి వీలులేని వారికి కూడా..**

**- జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా**



**జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ -01, మనం ప్రతినిది :** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది అత్యవసర సేవా విభాగంలో విధులలో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రతిపాదనలు సకాలంలో సమర్పించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా పోస్టల్ బ్యాలెట్ అంశం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 60 ప్రకారం నిర్దేశిత వర్గాలకు( ప్రత్యక్షంగా ఓటు వేయడానికి వీలులేని వారికి మాత్రమే) పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఎన్నికల కమిషన్ కల్పించిందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులలో ఉండే అధికారులు సిబ్బందికి, భారత ఎన్నికల కమిషన్ గుర్తించిన 13 రకాల అత్యవసర సేవలు రంగాలకు చెందిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఇండియన్ రైల్వేస్, ఆర్టీసి, ప్రెస్ ఇన్ఫర్మేషన్, దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, బిఎస్ఎన్ఎల్, మీడియా, ఫైర్ సర్వీసెస్ మొదలగు అత్యవసర సేవ రంగాలకు చెందిన విధులు నిర్వహించే అభ్యర్థులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేవారు పోలింగ్ కు పది రోజుల ముందు ఫామ్ 12 ద్వారా రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలని అన్నారు. ఎన్నికల పోలింగ్ విధులలో పాల్గొనే పోలింగ్ అధికారి ప్రిసైడింగ్ అధికారి ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. అత్యవసర సేవ విభాగాలకు చెందిన వారు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన ఐదు రోజుల్లోపు ఫార్మ్ 12 డి సమర్పించి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం పొందాలని తెలిపారు. విధులలో ఉన్న సిబ్బందికి మాత్రమే పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని, ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకొని అధికారులు సంబంధిత పోస్టల్ బ్యాలెట్ ప్రతిపాదనలు సకాలంలో సమర్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ డివిజన్ అధికారి రమాదేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



**కాటారం, నవంబర్ 1, మనం న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని జాదురావుపేట గ్రామ సర్పంచ్ ఆత్మకూరీ రాజయ్య యాదవ్ అన్నారు. బుధవారం గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీధర్ బాబు అధిక మెజార్టీతో గెలవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు వేమునూరీ ప్రభాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరీ రమేష్ హాజరయ్యారు. గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజయ్య యాదవ్ మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి అధికారం చేపట్టిన కేసీఆర్ కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. 9 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తుందన్నారు. కెసిఆర్ పాలనలో ప్రజలు విరక్తి చెందారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, అన్ని సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మజీద్, గ్రామ శాఖ అధ్యక్షులు సదానందం గౌడ్, ఫిరోజ్ గౌడ్, దుర్గం విజయ్, మహేష్, హనుమాల సంపత్, శశి కుమార్ యాదవ్, బొల్లంపల్లి శంకర్ గౌడ్, సంపత్, గోమాస మనోజ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



**మొగుళ్లపల్లి, నవంబర్ 1, మనం న్యూస్:** పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమేనని, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే సాధ్యమని, బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డిని మరోసారి ఆశీర్వ దించి భారీ మెజార్టీతో గెలిపిస్తే భూపాలపల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు అవకాశం ఉంటుందని చిట్యాల ఏఎంసీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని చింతలపల్లి గ్రామంలో ఉదయం 5:30 గంటల నుండి ఆయన తన బృందంతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించి, గ్రామంలోని ప్రతి గడప గడపను తట్టారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గండ్ర వెంకట రమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసపూరిత ప్రచారాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. స్థానిక సర్పంచ్ లడే సమ్మక్క మహిపాల్, సీనియర్ నాయకులు లడే మహేందర్, దార్ల ఆనంద్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కుమ్మరి సమ్మయ్య, ఉప సర్పంచ్ పోషాలు, నాయకులు గడ్డం సమ్మయ్య, పోతురాజు సమ్మయ్య, పసుల తిరుపతి, స్వామి పాల్గొన్నారు.

## సిసిఐ రైతుల నుండి కనీస మద్దతు ధరకు ఉత్పత్తులను కొనుగోలు చేస్తుంది

**- కలెక్టర్ పి ప్రావీణ్య**



**వరంగల్, నవంబర్ 1, మనం ప్రతినిధి :** కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రైతుల నుంచి కనీస మద్దతు ధరకు ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటి, ఏనుమాముల, వరంగల్ లో సిసిఐ వారి పత్తి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆమె లాంఛనంగా ప్రారంభించారు. నిబంధనలకు కట్టుబడి రైతుల నుంచి పత్తి ఉత్పత్తులను కార్పొరేషన్ కొనుగోలు చేస్తోందని తెలిపారు. రైతులకు అసౌకర్యం కలగకుండా పత్తిని కొనుగోలు చేయాలని మార్కెటింగ్, సిసిఐ అధికారులకు సూచించారు. నాణ్యతమైన పత్తిని కొనుగోలు కేంద్రమునకు తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యుటి జనరల్ మేనేజర్, సిసిఐ వరంగల్ దవే, అసిస్టెంట్ మేనేజర్ సచిన్ షిండే, ఇ మల్లేశం, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు మార్కెటింగ్ శాఖ, వరంగల్ అజ్మీర రాజు, ప్రాంతీయ ఉప సంచాలకులు మార్కెటింగ్ శాఖ, పి ప్రసాద్ రావు, జిల్లా మార్కెటింగ్ అధికారి, వరంగల్, బివి రాహుల్ ఉన్నత శ్రేణి కార్యదర్శి, గ్రేడ్-2 కార్యదర్శులు ఎండి బియాబాని, శ్రీరామోజు రాము, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షులు, ప్రతినిధులు, సిసిఐ, మార్కెట్ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బతుకులు ఆగం

**మొదటి పేజీ తరువాయి....** ముఖ్యమంత్రి కేసీఆర్ ఇరువై నాలుగు గంటలు ఇస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్ మాటలు నమ్మితే మోసపోతారని ఆ పార్టీకి ఎన్నికలల్లో సరైన బుద్ధి చెప్పాలని అన్నారు. ఒక్కసారి అవకాశం ఇస్తే నీతి నిజాయితీ తో పని చేసి గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, మండల అధ్యక్షులు బస్వాగాని శ్రీనివాస్, గ్రామాల సర్పంచ్ లు నేలూట్ల చిట్ల స్వరూపరాణి భూపాల్ రెడ్డి, పటేల్ గూడెం పెండ్లి దేవేంద్ర, నవాబ్ పేట్ భూడిద జయ రాజేశ్వర్, వడ్డీచర్ల కదారి కృష్ణ, నేలపోగుల దూసరి గణపతి, వనపర్తి వంగరాల శ్రీధర్, కొత్తపల్లి తుంగ ప్రవంతి నాగరాజు, ఎంపిటిసి సిద్దు గౌడ్, గండి మంగమ్మ, గోలి రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో బీజేపీ సతిగిల పడిందా..?

**-అభ్యర్థి విషయంలో నాయకులు, కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారా?**

**-కంట్రోల్ నేట్ (సికింద్రాబాద్) టికెట్ కావాలంటే స్టేషన్ ఘనపూర్ ఇచ్చారు**

**-నేను కోరుకుంది కాదు, బీజేపీ అభ్యర్థి గుండె విజయరామారావు**



**లింగాల ఘనపురం, నవంబర్ 1, మనం న్యూస్ :** ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ మాపార్టీ గుర్తుకు ఓటు వేయాలని జోరుగా ప్రచారం కొనసాగుతున్న, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం ఏలాంటి ప్రచారం చేయకపోవటం పట్ల మండలంలో ఆ పార్టీ సతిగిల పడిందా అని మండలంలోని ప్రజలు అనుకుంటున్నారు. ఎన్నికల ముందు మండలంలో జోష్ గా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, ఎన్నికల సమయంలో ఎందుకు దూరంగా ఉంటున్నారో మండలంలో ఓ ప్రశ్నగా మారింది. అభ్యర్థి ప్రకటించే విషయంలో అధిష్టానం సరైన నాయకుని ఎంచుకోలేపోవటమే కారణమా ? లేక బీజేపీ మండలపార్టీలో గ్రూప్ రాజకీయాలు ఏమైనా ఉన్నాయా? అని గ్రామాలలోని బీజేపీ కార్యకర్తలలో చర్చగా మారింది. ఓవైపు అన్ని నియోజకవర్గంలో అభ్యర్థులతో కలిసి ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నప్పటికి లింగాల ఘనపురం మండలంలో మాత్రం పార్టీ నీరు గారుస్తుంది, ఏదేమైనా ఎప్పటికైనా మండల నాయకులు, నియోజకవర్గం, జిల్లా నాయకులు కలిసి కట్టుగా పనిచేసి ప్రధానమంత్రి మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల దృష్టికి తీసుకుపోయి, విజయం సాధించేందుకు కృషి చేయాలని కార్యకర్తలు కోరుతున్నారు. కంట్రోల్ నెట్ (సికింద్రాబాద్ ) టికెట్ అడుగుతే స్టేషన్ ఘనపూర్ ఇచ్చారు. విజయరామారావు బీజేపీ పార్టీ అధిష్టానంకు కంట్రోల్ నెట్ టికెట్ కేటాయించామని ఇక్కడ నాకు తెలిసిన బంధువులు, మిత్రులు, సొంత ఇల్లు కూడా ఉందని చేప్పటం జరిగింది, కానీ అధిష్టానం మాత్రం నాకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం టికెట్ ఇస్తామని అక్కడినుండే బరిలో ఉండాలని అన్నారు. వారి ఆదేశాల మేరకే ఇక్కడికి రావటం జరిగింది. నేను కోరుకున్నది కాదని మాజీ మంత్రి, బీజేపీ అభ్యర్థి గుండె విజయరామారావు ఓ ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికలల్లో కలిసి కట్టుగా పనిచేసి నియోజకవర్గం గడ్డపై బీజేపీ జెండా ఎగరవేయాలని కోరారు.

## సహాయ ప్రిసైడింగ్ అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య**



**వరంగల్, నవంబర్ 1, మనం ప్రతినిధి :** ఈ నెల 30 న జరిగే అసంబ్లీ ఎన్నికలలో ప్రిసీడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. బుధవారం బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో వర్ధన్నపేట నియోజకవర్గ ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలలో వినియోగించే ఈవీఎం యంత్రాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి తదితర అంశాలకు సంబంధించి అందజేసిన కరదీపిక పుస్తకాలను క్షుణ్ణంగా చదువుకోవాలని వారికి సూచించారు. పోలింగ్ రోజు ఉదయం ఆరు గంటలకే మాక్ పోలింగ్ నిర్వహించాలని అన్నారు. మాక్ పోలింగ్ లో తప్పనిసరిగా 50 ఓట్లు పోలయ్యేలా చూడాలన్నారు. మాక్ పోలింగ్ తర్వాత వీవీ ప్యాట్ ల లోని స్లిప్స్ లను తీసివేసి సీల్ చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ రోజున వీవీ ప్యాట్ లలో ఏమైనా సమస్యలు ఉంటే సెక్టోరల్ అధికారులకు సంప్రదించాలని అన్నారు. పిఓ డైరీ తప్పనిసరిగా రాయాలని సూచించారు. పిఓ లు, ఏపీఓ లు సమన్వయంతో పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తిచేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎన్నికల సిబ్బందికి మాస్టర్ ట్రైనర్లు ఎన్నికల విధులు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై శిక్షణ ఇచ్చారు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెటర్నరీ అధికారి బాలకృష్ణ, వర్ధన్నపేట్ మునిసిపల్ కమిషనర్ జానా మాస్టర్ ట్రైనర్లు ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సిద్ధం చేయండి

**-సిపి అంబర్ కిషోర్ ఝూ**

**-వరంగల్ జిల్లాల డీఈఓ లు, కలెక్టర్లు ప్రావీణ్య, సిక్తా పట్నాయక్ ఆర్ఓలతో కలసి క్షేత్రస్థాయిలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాల పరిశీలన**





**వరంగల్, నవంబర్ 1, మనం ప్రతినిధి :** ఈవీఎం ల డిస్ట్రిబ్యూషన్ పంపిణీ సెంటర్లలో ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని వసతులతో సిద్ధం చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన వరంగల్, హన్మకొండ జిల్లాల డీఈఓ లు, కలెక్టర్లు, ప్రావీణ్య, సిక్తా పట్నాయక్ ఆర్ఓ లతో కలసి ఏనుమాముల మార్కెట్ యార్డులో వరంగల్ జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గాలకు, హనంకొండ జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాలకు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను, ఈవిఎం ల స్ట్రాంగ్ రూమ్ ల భద్రతను క్షేత్రస్థాయిలో పరిశీలించి పటిష్టంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ ఈవిఎం స్ట్రాంగ్ రూమ్ ల పంపిణీ కేంద్రాలకు, పంపిణీ కేంద్రాల నుండి సంబంధిత పోలింగ్ కేంద్రాలకు రూట్ మ్యాప్ వన్ వేగా పటిష్టంగా ఉండాలని అన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు సమష్టిగా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. పోలింగ్, కౌంటింగ్ లలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను ఆర్వోలు సమీక్షించుకోవాలని, కౌంటింగ్ కొరకు కౌంటింగ్ సిబ్బంది, ఎజెంట్స్, ప్రేవేశం, బయటకు వెళ్లేదారి వేర్వేరుగా బ్యారిగేట్లతో ఉండాలని, అదే విదంగా ఎన్నికల భద్రత, విద్యుత్, విఐపి పార్కింగ్, పోలింగ్ ఏజెంట్లుకు కావాల్సిన నీటి, టాయ్‌లెట్ల సౌకర్యం, పార్కింగ్ లలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను చేసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల ప్రాంతాలలో భద్రత అత్యంత కట్టుదిట్టంగా ఉండాలన్నారు. సిసి కెమెరాలతో నిరంతర నిఘా ఉంచాలన్నారు. ఇంకా ఏమైనా అదనపు ఏర్పాట్లు ఉంటే త్వరతగిన పూర్తి చేయాలన్నారు. ఆదేశించారు. ఎన్నికల సామగ్రి గది, ఈవీఎం కమిషన్ హాల్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ సెల్ అకౌంటింగ్ టీం, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్, వీడియో వ్యూవింగ్ టీం సెల్ ల సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ముందు చుట్టూ సిసి కెమెరాలు ఉండాలి అని తెలిపారు. అగ్నిమాపక యంత్రం అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ లు, జిడబ్లుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ, అదనపు కలెక్టర్ మహేందర్ జి, హనుమకొండ ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, డిసిపి రవీందర్, అర్డిఓ లు రమేష్, శ్రీనివాస్, ఏసిపి, రెవిన్యూ, పోలీస్, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.